*This question paper contains 2 printed pages.* **Your Roll No.** ..........................

| | | |
|---|---|---|
| *Sl. No. of Ques. Paper* | : **5143** | **G** |
| *Unique Paper Code* | : **208164** | |
| *Name of Paper* | : **Functional Grammar and Language Skills** | |
| *Name of Course* | : **B.A. (Prog.) Telugu Language (A)** | |
| *Semester* | : **I** | |
| *Duration :* | : **3 hours** | |
| *Maximum Marks* | : **75** | |

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. వాక్యమును నిర్వచించి, సంకీర్ణ వాక్యాలను వివరించండి.

*లేదా*

విశేషణములను గూర్చి సోదాహరణంగా వ్రాయండి. **15**

2. తెలుగులో లింగనిర్ణయప్రణాళికను విశదీకరించండి.

*లేదా*

ప్రత్యయములలక్షణ నిరూపణ చేయండి. **10**

3. ఈ క్రిందివానిలో *మూడింటిని* గూర్చి వ్రాయండి:

   (i) ఏక వచనము.

   (ii) అవ్యయము.

   (iii) అమహద్వాచకము.

   (iv) సర్వనామము.

   (v) తద్భవము. **3X5=15**

4. విదేశాలలో ఉన్న మీ కలం స్నేహితునికి తెలుగువారి పండుగలలో ఒకదానిని గూర్చి లేఖను వ్రాయండి.

*లేదా*

అమరావతీ రాష్ట్రనిర్మాణం జరుగుతున్న తరుణంలో మీ ఆశలను, ఆశయాలను వివరిస్తూ పత్రికా సంపాదకునికి ఒక ఉత్తరం వ్రాయండి. **10**

5. ఈ క్రింది జాతీయాలు, సామెతల్లో *రెండింటిని* వివరించండి:

   (i) ఏ చెట్టు లేనిచోట ఆముదపు చెట్టే మహావృక్షం.

   (ii) అంగడి అమ్మి గొంగళి కొన్నట్లు.

   (iii) చేటభారతం.

   (iv) గోరంత దీపం కొండంత వెలుగు. **2X2½=5**

6. ఈ క్రింది పారిభాషిక పదాలలో *రెండింటిని* వివరించండి:

   (i) వీథీ నాటకము.

   (ii) ధీరోదాత్తుడు.

   (iii) రసము

   (iv) నవల. **2X2½=5**

P.T.O

7. ఈ క్రింది అంశాన్ని చదివి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి:

భారతదేశపు కీర్తి నలుదిశల విస్తరింపచేసిన జానపద చిత్రకారుడు జామినీ రాయ్. భారతీయ చిత్రకళలో ఆయన ఒక మైలురాయి. జామినీ రాయ్ చిత్రాన్ని ఇద్దరు చూస్తే, ఇద్దరికీ రెండు వేరువేరు అభిప్రాయాలు కలుగుతాయి. ఒకరు భారతదేశ చిత్రకారుల్లో అత్యంత ప్రతిభాశాలి, మహామేధావి, సాహసిగా లెక్కవేస్తే, రెండవవారు జానపదులు - ఏనాడోవేసిన చిత్రాలకు నకళ్ళు తయారుచేసే అతిసాధారణమైన, చవుకబారు చిత్రకారుడిగా పరిగణిస్తారు. ఇలా విభిన్నకోణాల్లో చిక్కుకున్న వ్యక్తిని గురించి బెవర్లీ నికలస్ సంవత్సరం పాటు భారతదేశమంతా తిరిగి ఎన్నో చిత్రాలు చూసి, ఎంతోమంది చిత్రకారులని కలిసిన మీ దట, "భారతదేశంలో గొప్ప చిత్రకారుల గురించి చెప్పాలంటే ఒక్క జామినీ రాయ్‌ని గురించే చెప్పాలి," అన్నారు.

మరుగు పడిన జానపద కళలోని ఔన్నత్యాన్ని వెలికితీసి ప్రాణప్రతిష్ఠ చేయడంలోనే వుంది రాయ్ గొప్పతనం. దేశంలో ఎంతోమంది విజ్ఞుల విమర్శలకు గురి ఐనా రాయ్ చిత్రకళ విజయం పొందింది. ధనం ఆర్జించింది. ఎంతోమంది చిత్రకారులను ఆకర్షించింది. ఆయన మార్గదర్శకత్వంలో జానపద చిత్రకళ అంటే జామినీ రాయ్ మారుపేరు అయింది. జామినీ రాయ్ చిత్రకళను సమీక్షిస్తూ శ్రీ ముల్కరాజ్ ఆనంద్, "భారతీయతత్వం, తంత్రాలలోని నిబిడీకృతజీవాన్ని ఒకవైపు, నేటి మధ్యతరగతి ప్రజాజీవితాన్నంటిపెట్టుకున్న మనోవైకల్యం, ఆకలి, క్రూరత్వం, బాధల్ని రెండవ వైపు, అధిగమించి తన భావాల్ని, అనుభవాల్ని, మనోదృశ్యాల్ని విడమర్చి ఈ దృశ్య సంబంధమైన చిత్రకళలో చెప్పడంలోనే వుంది రాయ్ ప్రజ్ఞ" అన్నారు.

"జీవితానుభవం, బాధలు, మానసిక శారీరకసమస్యల చికాకుల నుండి వచ్చేదే కళ" అంటాడు రాయ్. ఇది ఎంతైనా సత్యం. ఆయన జీవితాన్ని చూస్తే తెలుస్తుంది ఎన్ని కష్టాలను, ఎదురుదెబ్బలను తిన్నాడో, మానసికంగా ఎంత కుతకుతవుడికిపోయాడో. అది అంతా తానే ద్రిగమింగి, మనకు అందిస్తున్నాడు వెన్నెలలాంటి స్వచ్ఛమైన, అపూర్వమైన జానపదకళని. నిజానికి రాయ్ పేరులోనే వుంది అది. యామిని అనే పదాన్ని జామిని అని పలుకుతారు బెంగాలీయులు. యామిని అంటే చీకటి అని అర్థం. ఆయన చిత్రాలు ఎప్పుడూ మన మనసులో మెదుల్తుంటాయి. చిత్రాలతోపాటు ఆ చిత్రాల వెనుకగా జామినీ రాయ్ మసకగా కనిపిస్తుంటాడు మన అంతర్ దృష్టికి.

<@ ప్రశ్నలు @>

(i) జామినీ రాయ్ చిత్రకళలో కానవచ్చే రెండు కోణాలేవి?

(ii) జామినీ రాయ్ చిత్రాలపై విమర్శకుల అభిప్రాయాలను సంక్షేపించండి.

(iii) జామినీ రాయ్ గొప్పదనానికి కారణాలను వివరించండి.

(iv) జామినీ రాయ్ అన్న పేరులోని ఔచిత్యాన్ని రచయిత ఏ విధంగా సమర్థించారు?

(v) ఈ ప్రసంగానికి ఒక మంచి శీర్షికను సూచించండి. 3X5=15



100